సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, పార్టీ శ్రేణులు

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

జగిత్యాల/మెట్‌పల్లి/జగిత్యాల టౌన్/ రూరల్ / మెట్‌పల్లిరూరల్/ పెగడపల్లి/రాయికల్/మల్లాపూర్/ సారంగాపూర్/ ఇబ్రహీంపట్నం/కోరుట్ల/ మేడిపల్లి/ కథలాపూర్/ కొడిమ్యాల, జనవరి 3: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి, మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. కాగా, జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ ఆవరణలో జిల్లా విద్యాధికారి రాము ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, సావిత్రీబాయి పూలే జీవితం నాటి, నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాలికా విద్యాభివృద్ధికి ఎంతగానో శ్రమించారని కొనియాడారు. అనంతరం అదనపు కలెక్టర్ బీఎస్ లత, మండల మహిళా విద్యాధికారులను, గెజిటెడ్ మహిళా ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా విద్యాధికారి రాములు శాలువాలతో సత్కరించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు మహేశ్, జలందర్, నాయకులు తుమ్మ గంగాధర్, ఆనందరావు, గంగాధర్, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, లక్ష్మి, హరీశ్, ప్రణయ్, పతాప్, చందు, అజయ్, సాయి చందు, సాయి, నరేశ్, చందోలి ప్యాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు పాల్గొన్నారు. అలాగే, కలెక్టరేట్ ప్రాంగణంలో సావిత్రీబాయి పూలే దంపతుల చిత్రపటాలకు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, బీసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, పూలే చిత్రపటానికి బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు రాంచందర్, వంశీ, రోజా, మల్లీశ్వరి, రవి, హృషికేష్, నగేశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, పూలే చిత్రపటానికి తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, కోశాధికారి ప్రకాశ్ రావు, ఉపాధ్యక్షులు హన్మంత రెడ్డి, ఎండీ యాకూబ్, సయ్యద్ యూసుఫ్, ఎండీ జాఫర్, ఎండీ ఇక్బాల్, నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగిత్యాలలోని ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాలలో సావిత్రీ బాయి చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రాజు, సురేందర్, సాయి మధుకర్, అధ్యాపకులు పాల్గొన్నారు. జగిత్యాలలోని బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఆలియా మక్సుద్, ఎన్ఎస్ఎస్ అధికారి తిరుపతిరెడ్డి, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగిత్యాలలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతర్గాం జడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు రాజేందర్, నాయకులు శంకర్, లక్ష్మణ్, సంపత్, రాజ్‌కుమార్, గంగాధర్, షేక్ షాకీర్, రెడ్డి, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య, ఉపాధ్యాయులు భూపతిరావు, రజికర్ రెడ్డి, రాజేందర్, ఫక్రొద్దీన్, శరత్, కోటేశ్వర్ రావు పాల్గొన్నారు. బీర్‌పూర్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిల్ప-రమేశ్, నాయకులు నర్సయ్య, మల్లేశం, లింగన్న, రాజన్న, మధుకర్, రాజు, బన్ని పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో పూలే చిత్రపటానికి అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కేవీ సంతోష్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కమలాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్లు వెంకటయ్య, వెంకటేశ్వర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు. మల్లాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గుండంపల్లి ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, హెచ్ఎం శ్రీనివాస్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సులోచన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పూలే చిత్రపటానికి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శంకర్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నర్సయ్య, ప్రవీణ్, గోపి, మల్లేశం, మల్లయ్య, మహ్మద్ ఇంతియాజ్, సాయికుమార్, గంగరాజం, మాజీ సర్పంచ్ తిరుపతి, గోపాల్, రాజేశ్, సంజీవ్, రవీందర్ పాల్గొన్నారు. అల్లీపూర్‌లో పూలే చిత్రపటానికి నాయకులు ప్రవీణ్‌కుమార్, శంకర్, తిరుపతి రెడ్డి, సతీశ్, వేణు, రవి, నాగేష్, శ్రీను పూలమాలలు వేసి నివాళులర్పించారు. సారంగాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా అధ్యాపకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు, మాజీ వైస్ ఎంపీపీ కొండ్ర రాంచందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం వేంపేట, మేడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో, బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలం కోమటికొండాపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మేడిపల్లి మండలం కొండాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయుడు సత్తర్ ఖలీదా, ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, మనోహర్, రాజేందర్‌రెడ్డి, మల్హాల్ రావు, నర్సయ్య, చంద్రప్రకాశ్, రాజేందర్, నరేశ్, దయాకర్ పాల్గొన్నారు. కొడిమ్యాల జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఉపాధ్యాయురాలు విజయేంద్ర, ప్రిన్సిపాల్ వేణు, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, స్వామి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

మెట్‌పల్లి: సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

- కలెక్టర్ సత్యప్రసాద్
- మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం తనిఖీ

మెట్‌పల్లి, జనవరి 3: ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డుల గదులు, నిల్వ చేసిన రికార్డులు, కోర్టు కేసులు, ధరణికి సంబంధించిన దరఖాస్తులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారదర్శకంగా జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యాలయం లోపల, వెలుపల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఇక్కడ ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులున్నారు.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ఇబ్రహీంపట్నం, జనవరి 3: గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం అధికారులు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆయన తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అమ్మక్కపేటలో నర్సరీతో పాటు వైకుంఠదామాన్ని పరిశీలించారు. నర్సరీలో పండ్లు, పూల మొక్కలు పెంచాలని నిర్వాహకులకు సూచించారు. వైకుంఠదామం ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి పూల మొక్కలు నాటాలని ఆదేశించారు. ఆర్డీవో శ్రీనివాస్, డీపీవో రఘువరన్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, తదితరులున్నారు.

బీఆర్ఎస్ యూత్ నాయకుడు మృతి

పెగడపల్లి, జనవరి 3: పెగడపల్లి మండలం రాంబద్రునిపల్లిలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు కోటేశ్వర్‌రావు గురువారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. కోటేశ్వర్‌రావు మృతదేహాన్ని శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, కోటేశ్వర్‌రావు అంత్యక్రియలకు పెగడపల్లి విండో చైర్మన్ వోరుగంటి రమణారావు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, కాశెట్టి సత్తయ్య, రవీందర్, ఆంజనేయులు, రాజశేఖర్‌గౌడ్, తిరుపతినాయక్, సత్యనారాయణరెడ్డి, తిరుపతిరెడ్డి, తిరుపతి, వీరేశం, శ్రీనివాస్, సాగర్‌రావు, కార్యకర్తలు, తదితరులు హాజరయ్యారు.

కోటేశ్వర్‌రావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఈశ్వర్

సీనియర్ సిటీజన్లు సమాజ మార్గదర్శకులు

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల, జనవరి 3: సీనియర్ సిటీజన్లు సమాజ మార్గదర్శకులని అదనపు కలెక్టర్ బీఎస్ లత పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లు, వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు పత్రికలను శుక్రవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సీనియర్ సిటీజన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు హన్మంత రెడ్డి, ఎండీ యాకూబ్, విజయ్, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, ఎండీ జబ్బార్, ఎండీ ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, దిండిగాల విఠల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్న పత్రం ఆవిష్కరిస్తున్న పరీక్ష కో-కన్వీనర్లు, ఎంఈవో, తదితరులు

ఒలింపియాడ్ టెస్ట్

జగిత్యాలటవర్ సర్కిల్/ జగిత్యాల టౌన్, జనవరి 3: జిల్లా కేంద్రంలోని పురాతన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టీఏ) ఆధ్వర్యంలో జగిత్యాల అర్బన్ మండల విద్యార్థులకు ఇంగ్లిష్ ఒలింపియాడ్ టెస్ట్, ఎలక్యూషన్ పోటీలు నిర్వహించినట్లు కో-కన్వీనర్లు మోటూరి శ్రీనివాస్, పల్లె శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇంగ్లిష్ ఒలింపియాడ్ టెస్ట్‌లో కావ్యశ్రీ, సోను గౌడ్, రక్షిత ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలువగా, ఎలాక్యూషన్ పోటీల్లో వర్షిణి, గీతిక, ధన్‌రాజ్ ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భీమయ్య, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఈఎల్‌టీఏ జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజశేఖర్ పాల్గొన్నారు.

సారంగాపూర్, జనవరి 3: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల స్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో అర్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రక్షిత, అయేషా బేగం, జుంజురు వర్ధిన్, విగ్నేష్ ప్రతిభ చూపి జిల్లా స్థాయి పరీక్షకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి కిశోర్ తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

మేడిపల్లి, జనవరి 3: భీమారం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లిష్ ఒలింపియాడ్ టెస్ట్, ఎలాక్యూషన్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈవో మధుసూదన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశ్ఫక్, అశోక్, ఉపాధ్యాయులు మల్హాల్‌రావు, శ్రీధర్, కొండాల్‌రెడ్డి, వెంకటరమణ, కనకయ్య, నజీమా, గంగాధర్, నరేందర్, తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ వాగులో భారీ కొండ చిలువ

జగిత్యాల టౌన్, జనవరి 3: జిల్లా కేంద్రంలోని ధరూర్ వాగులో వలలో భారీ కొండ చిలువ చిక్కుకుంది. స్థానికులు చూసి శుక్రవారం ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. డీఎఫ్‌వో రవిప్రసాద్ స్పందించి ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌తో పాటు ముగ్గురు బీట్ అధికారులను పంపించగా వారు కొండ చిలువను బయటకు తీసి సంచిలో బంధించి అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు.

కొండ చిలువను సంచిలో బంధిస్తున్న ఫారెస్ట్ అధికారులు

అటవీ భూముల ఆక్రమణపై అధికారుల విచారణ

మెట్‌పల్లి రూరల్, జనవరి 3: మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ శివారులో అటవీ భూముల ఆక్రమణపై అధికారులు విచారణ జరిపారు. గ్రామ శివారులో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని గ్రామస్తులు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కాగా, మెట్‌పల్లి, రాయికల్ ఎఫ్‌ఆర్వోలు షౌకత్ అలీ, భూమేశ్వర్ శుక్రవారం ట్రాన్స్ ఏడీ మనోహర్‌తో కలిసి భూములను పరిశీలించారు. అటవీ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను తొలగింపజేశారు. అనంతరం అధికారులు ఆత్మకూర్ గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఆత్మకూర్, ఆత్మనగర్ గ్రామస్తులు అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులను నిలదీశారు. అటవీ భూములను ఆక్రమిస్తే గతంలో కేసులు సైతం పెట్టామని, ఆక్రమణను అడ్డుకునేందుకు గ్రామస్తుల సహకారం కూడా ఉండాలని అధికారులు తెలిపారు. కాగా, సీఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐలు కిరణ్‌కుమార్, అనిల్ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో అరుణ్, ఎస్ఎఫ్‌వో చైతన్యశ్రీ, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా శక్తి యూనిట్లు పరిశీలన

జగిత్యాల రూరల్, జనవరి 3: జగిత్యాల రూరల్ మండలం పొలాస, పొరండ్ల, లక్ష్మీపూర్, తదితర గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు నిర్వహిస్తున్న మహిళా శక్తి యూనిట్లను శుక్రవారం డీఆర్డీవో రఘువరన్ పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీడీ చరణ్ దాస్, ఏపీఎం గంగాధర్, సీసీలు రవీందర్, మరియా, సమాఖ్య అధ్యక్షురాలు సత్తవ్వ, వీవోఏలు, యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

పెగడపల్లి, జనవరి 3: గ్రామాల్లో పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మనోహర్ అధ్యక్షతన గ్రామాల ప్రత్యేకాధికారులతో శుక్రవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీవో మహేందర్, ఏఈ శంషేర్‌అలీ, ఎంఈవో సులోచన, ఏవో శ్రీకాంత్, ఏపీఎం సమత, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

మెట్‌పల్లి, జనవరి 3: సావిత్రీ బాయి పూలే జీవితం మహిళలకు స్ఫూర్తిదాయకమని మెట్‌పల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అరుణ్‌కుమార్ కొనియాడారు. పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింబాద్రి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కోరుట్ల, జనవరి 3: పట్టణంలోని ఝూన్సీ రోడ్డు సమీపంలో గల సినిమా హాల్ ఎదుట శుక్రవారం సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖాన మార్చురీ గదిలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. సదరు వ్యక్తి ఆచూకీ తెలిసినవారు కోరుట్ల ఎస్‌ఐ సెల్ నంబర్ 87126 56790, సీఐ సెల్ నంబర్ 87126 56820కు సమాచారం అందించాలని కోరారు.

టీఎన్జీవో మెట్‌పల్లి యూనిట్ కార్యవర్గం

జగిత్యాల టౌన్, జనవరి 3: మెట్‌పల్లి పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో మెట్‌పల్లి యూనిట్ టీఎన్జీవో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులను కోఆప్షన్ ద్వారా ఎన్నుకున్నట్లు టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిర్యాల నాగేందర్‌రెడ్డి, అమరేందర్ రెడ్డి తెలిపారు. మెట్‌పల్లి యూనిట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ స్వామి, కార్యదర్శిగా హరిప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు ఎండీ మహమూద్, జిల్లా కోశాధికారి సాహెద్‌బాబు, మోహన్, గంగాధర్, చంద్రయ్య, నర్సయ్య, మధు, రవీందర్, జనార్దన్, రవి, విష్ణు, కిశోర్, గోపీ, ఖాజా ఫక్రుద్దీన్, అశ్విత, రజిత, చంద్రప్రకాశ్ పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలు

రాయికల్, జనవరి 3: భూపతిపూర్ గ్రామంలోని ఎస్సారెస్పీ కాలువ చెత్తాచెదారంతో నిండిపోయింది. దీంతో శుక్రవారం కాలువకు విడుదల చేసిన నీరు తూముల నుంచి వెళ్లలేక రైతులు వేసిన పంట పొలాల గుండా ప్రవహిస్తున్నాయి. తమ పంట పొలాలు నీటి మునిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు త్వరగా స్పందించి కాలువను శుభ్రం చేయించి, నీళ్లు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నేత్ర వైద్య శిబిరం

రాయికల్, జనవరి 3: పట్టణంలోని ప్రగతి విద్యాలయంలో ప్రెస్ క్లబ్(జేఏసీ) ఆధ్వర్యంలో అర్చన ఐ కేర్ వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుమన్, పర్వేజ్, పాఠశాల ప్రిన్సిపాల్ బాలే శేఖర్, డైరెక్టర్ బాలే నిఖిల్ కుమార్, ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి, కోశాధికారి మచ్చ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు మృతికి సంతాపం

పెగడపల్లి, జనవరి 3: పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎండీ సజ్జత్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. అనారోగ్యంతో బాధపడుతున్న సజ్జద్ తన స్వగ్రామం మానకొండూర్‌లో మృతి చెందాడు. సజ్జద్ మృతి పట్ల జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, మల్యాల సీఐ నీలం రవి, ఎస్‌ఐ రవికిరణ్, పోలీస్ సిబ్బంది సంతాపం తెలిపారు.

బీమా చెక్కు అందజేత

కథలాపూర్, జనవరి 3: చింతకుంట గ్రామానికి చెందిన ఉత్కం శ్రీనివాస్ ఇటీవల మృతిచెందారు. కాగా, భూషణరావుపేటలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో ఖాతా ఉండగా ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా చేయించాడు. రూ. 2 లక్షలు మంజూరు కాగా, శ్రీనివాస్ భార్య జ్యోతికి శుక్రవారం బీమా సొమ్ము మంజూరు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, నాయకుడు మల్లేశం, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

మొరం, ఇసుక తరలిస్తున్న వాహనాల పట్టివేత

మెట్‌పల్లి, జనవరి 3: అక్రమంగా మొరం, ఇసుక తరలిస్తున్న వాహనాలను మెట్‌పల్లి పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం ఎస్‌ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, ఇసుక టిప్పర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి, రెవెన్యూ అధికారులకు అప్పగించారు. అలాగే, మెట్‌పల్లి మండలం ఆత్మనగర్ శివారులోని వాగులో ఇసుక అక్రమ తవ్వకాలకు వినియోగిస్తున్న ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకొని యజమానిపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, మొరం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు.

హరిత మెట్‌పల్లిగా తీర్చిదిద్దుతాం

మెట్‌పల్లి, జనవరి 3: మెట్‌పల్లిని హరిత పట్టణంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని రేగుంట శివారులో గల నర్సరీని శుక్రవారం ఆయన పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. 3.5 ఎకరాల విస్తీర్ణంతో కూడిన నర్సరీలో పూలు, పండ్లు వివిధ రకాల మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిపై డివైడర్ల మధ్యలో పూల మొక్కలను నాటాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, పర్యావరణ ఇంజినీర్ విష్ణు, ముజీబ్, నిజామొద్దీన్, అశోక్, నరేశ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చూపించాలి

జగిత్యాల టౌన్, జనవరి 3: 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పీఆర్‌టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, కేవలం స్పౌజ్ ఉపాధ్యాయులకు మాత్రమే కాకుండా బాధిత ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరావు, అమర్నాథ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల రూరల్, జనవరి 3: ధరూర్ గ్రామానికి చెందిన కొలుగూరి సత్యనారాయణ రావు అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు, జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, వెలమ సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాయకులు ఉన్నారు.

ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దు

మారుతీనగర్, జనవరి 3: ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని డీటీవో శ్రీనివాస్ సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం మేనేజర్ దేవరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ భద్రత మాసోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చాలా మంది సెల్‌ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారన్నారు. డిపోలో 20 సంవత్సరాలుగా డ్రైవింగ్ చేస్తూ ఎలాంటి యాక్సిడెంట్లు చేయని డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు (ప్రగతి చక్రం అవార్డు) అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో కోరుట్ల డీఎం మనోహర్, ఆర్టీసీ సిబ్బంది రెడ్డి, లాల్, నారాయణ, నాగన్న, శేఖర్, నగేష్, రాఘవ, వేణుగోపాల్, సురేందర్, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

అయోడిన్ లోపంపై అవగాహన పెంచుకోవాలి

జగిత్యాల, జనవరి 3: అయోడిన్ లోపంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఎంఈవో భూమయ్య సూచించారు. ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఐటీసీ సహకారంతో స్మార్ట్ ఆశీర్వాద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులకు అయోడిన్ లోపాలపై అవగాహన సదస్సు నిర్వహించగా, ఎంఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ గుంటి రవికుమార్, రిసోర్స్‌పర్సన్ వంశీకృష్ణ, టీమ్ సభ్యులు రచన, సంధ్య, తిరుపతి, సంజన, పాఠశాల హెచ్ఎం చంద్రకళ, టీచర్లు బోయినిపెల్లి ఆనందరావు, సూర్యప్రకాశ్, విద్యాదేవి, మల్లికార్జున్, సంజీవయ్య, అరుణ, హరిత, సావిత్రి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

జగిత్యాల, జనవరి 3: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని 16, ఒకటో వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగిత్యాల లోయావర్ రోడ్డు గుండా అనంతారం వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు కూతురు రాజేశ్, కూసరి అనిల్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని జమాతే ఇస్లామీ హింద్ కార్యాలయంలో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఇమాద్ ఉద్దీన్, షోయబ్ ఉల్ హక్, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న ఆలయ ఈవో బదిలీ

- వేములవాడ ఆలయ ఈవోకు అదనపు బాధ్యతలు



వినోద్‌రెడ్డి

మల్యాల, జనవరి 3: కొండగట్టు అంజన్న ఆలయ ఈవో రామకృష్ణారావును సికింద్రాబాద్‌లోని వినాయక మందిరానికి బదిలీ చేస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఈవోగా పని చేస్తున్న వినోద్‌రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో బదిలీపై వెళ్తున్న ఈవో రామకృష్ణారావును ఆలయ ఉద్యోగులు, అర్చకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

టెక్నికల్ అఫీషియల్‌గా రవీందర్ ఎంపిక

జగిత్యాల టవర్ సర్కిల్, జనవరి 3: న్యూఢిల్లీలో నిర్వహించే ఖోఖో వరల్డ్ కప్ ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్‌గా జిల్లాకు చెందిన టీఎస్ యూటీఎఫ్ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ అనంతుల రవీందర్ ఎంపికయ్యారు. రవీందర్ ఎంపిక పట్ల యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవేల శ్యాం సుందర్, అంబటి భుమేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

కోరుట్ల రూరల్, జనవరి 3: మండలంలోని తిమ్మాయిపల్లి, ఐలాపూర్ గ్రామాల్లో శుక్రవారం అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టారు. సర్వేను ఎంపీడీవో రామకృష్ణ పరిశీలించారు. సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

కథలాపూర్, జనవరి 3: తమ డిమాండ్లను నెరవేర్చాలని కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో శంకర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నర్సయ్య, దశరథం, మల్కయ్య, రవి పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ ఫొటో పెట్టాలి

కథలాపూర్, జనవరి 3: ఈనెల 26న నిర్వహించే గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ ఫొటో పెట్టాలని మండల అంబేద్కర్ మాదిగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, గణేశ్, దేవేందర్, ఇస్తార్, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★YRG CARE రామగుండం TI ప్రాజెక్ట్ పెద్దపల్లి జిల్లాలో పనిచేయుటకు 1 ORW (Out Rich Worker) కావలెను. Qly: 10th, HIV/AIDS నివారణలో పని చేసిన 3 సం॥రాల అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం: 10,500/- TA: 1500/- Application Last Date: 6-1-2025, Email:ramagundamti@yrgcare.org సెల్: 6303172742, 9949464787 NTK-335657

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720. NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189